# ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**శెనార్తి మీడియా, మంచిర్యాల**



రైతుల సంక్షేమం దృష్ట్యా అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మే 22న మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట, సారంగపల్లి, గుడిపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతోంది. అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం రక్షణకు తగిన చర్యలు తీసుకుంటూ, వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి" అని సూచించారు. సన్నరకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 అదనపు బోనస్ అందజేస్తామని వెల్లడించారు.రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, టార్పాలిన్లు, గోనెసంచులు అందుబాటులో ఉంచామని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం కింద త్రాగునీరు, విద్యుత్ సమస్యలు తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**రైతుల ఖాతాల్లో రూ.174 కోట్లు జమ..**

జిల్లాలో ఇప్పటివరకు 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 318 కేంద్రాల ద్వారా 1,41,266 టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్లు అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. 18,978 మంది రైతుల ఖాతాల్లో రూ.174.11 కోట్లు జమ చేయడం జరిగిందని, ఈ సంవత్సరం గత ఏడాదితో పోలిస్తే 30 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు.ప్రతిరోజు 4,000-8,000 టన్నుల ధాన్యం కొలిచి 358 లారీల ద్వారా జిల్లాలోని 198 మిల్లులకు తరలిస్తామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యంగా సిద్ధం చేసి మద్దతు ధర సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

**తొలగించిన కొనుగోలు కేంద్రాలు**

తమ లక్ష్యాలను పూర్తి చేసిన 107 కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగిందని, మిగిలిన కేంద్రాలు నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

- రామగుండం పోలీస్ కమీషనర్

**శెనార్తి మీడియా, రామగుండం/మంచిర్యాల**

సంఘ సంస్కర్త ఎం.వి. భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయం అని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో దళితుల అభ్యున్నతికి అనేక పోరాటాలు జరిపారని, ఆంధ్రసభ స్థాపించి సామాజిక సమానత్వానికి సంకల్పమై నిలిచారని ప్రశంసించారు. దళిత విద్య కోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి వారి హక్కుల కోసం నిస్వార్థంగా కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ సేవలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి.రాజు, ఏసీపీ రాఘవేంద్ర రావు, ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఆర్మ్డ్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమాజంలో భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమీషనర్ పిలుపునిచ్చారు.

## దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు. దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను భావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో మాజీ ఎమ్మెల్యే కుటుంబం ప్రత్యేక పూజలు



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలో త్రివేణి సంగమం వద్ద మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు కుటుంబంతో కలిసి పుష్కర స్నానం చేశారు. అనంతరం కాళేశ్వరుడిని, సరస్వతి దేవిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కరించాలి

- ఉపాధ్యాయ ఐక్య వేదిక డిమాండ్

**శెనార్తి మీడియా: వేములవాడ**




ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. గత పదిహేను రోజుల క్రితం సమస్యలపై ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేసి, సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు, సమస్యలు సేకరించి నివేదికను సమర్పించినప్పటికీ ముఖ్యమంత్రి ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడం నిరాశ కలిగిస్తున్నదని వేదిక నేతలు విమర్శించారు.పెండింగ్ డిఏ లను వెంటనే మంజూరు చేయాలని, పీఆర్సీ అమలుకు తగిన చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల సహనాన్ని పరీక్షించకుండా సమస్యలను పరిష్కరించాలని వేదిక నేతలు ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు A కిషన్, V తిరుపతి, K ముఖేష్, L లాక్య, జలేందర్ రెడ్డి, అనిల్ రావు, శ్రీధర్, శ్రీనివాస చారి, శ్రీనివాస్, లింగయ్య, రామస్వామి, శంకర్, కుమార్, సంజీవ్, విష్ణు ప్రసాద్, రవి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ



**శెనార్తి మీడియా, వేములవాడ**

హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన భక్తులకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చల్లటి మినరల్ వాటర్, అరటిపండ్లను పంపిణీ చేశారు. దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులకు ఉపశమనం కలిగించిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. సహకారం అందించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, పొద్యాల వేణు, వనపర్తి కరుణాకర్, పిన్నింటి హనుమాండ్లు, జిల్లా రమేష్, రాజేశం, దెబ్బెటి రాజు, చేకుర్తి నవీన్, మాడిశెట్టి రమాదేవి గోపీ దంపతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు 'జీనియస్' క్రీడాకారులు

**చిన్నారులను అభినందించిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**



**శెనార్తి మీడియా, కరీంనగర్:**

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్ ( బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్ , శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్పత్తులకు ప్రపంచ సుందరీమణుల ప్రశంసలు



**శెనార్తి మీడియా, మంచిర్యాల/హైదరాబాద్**

హైదరాబాద్ శిల్పారామం పక్కన ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారులో గురువారం ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన స్టాల్ ను వీరు పరిశీలించారు. సమితి సభ్యులు శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన బ్యాగులు, పర్సులు, మగ్గం వర్క్ దుస్తులను పరిశీలించి, ఉత్పత్తుల నాణ్యతపై ప్రశంసలు కురిపించారు.స్వయం ఉపాధి దిశగా మహిళల కృషి, ప్రతిభను వారు అభినందిస్తూ, విక్రయశాలలో ఉన్న మహిళలతో ముచ్చటించారు. అనేక ఉత్పత్తుల తయారీ ప్రక్రియను వివరించమని అడిగి తెలుసుకున్నారు. వారి ఉత్పత్తులతో పాటు సెల్ఫీలు దిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి వచ్చిన ప్రశంసలు తమకు గర్వకారణం అని తెలిపారు. సేవా సమితి ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన సింగరేణి యాజమాన్యం, ఈ బజారులో స్టాల్ ఏర్పాటుకు సహకరించిన సీఎండీ బలరామ్, సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వసతి, రవాణా సదుపాయాలను అందించడం, హైదరాబాద్లో స్టాల్ ఏర్పాటుకు తోడ్పడడం, ప్రపంచ సుందరీమణులను బజారుకు తీసుకురావడం ద్వారా తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించినందుకు సింగరేణి యాజమాన్యానికి సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగరేణి లేబర్ యూనియన్ యువజన విభాగం అధ్యక్షుడిగా అరుముల్ల రాజు



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి) యువజన విభాగం అధ్యక్షుడిగా అరుముల్ల రాజు నియమితులయ్యారు. నియామక పత్రాన్ని గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... యువతలో నాయకత్వం అభివృద్ధి చేసేందుకు ఈ విభాగం ముఖ్యపాత్ర పోషిస్తుందని, కార్మిక చట్టాలపై అవగాహన పెంచుకునేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అరుముల్ల రాజు తన నియామకంపై సంతోషం వ్యక్తం చేస్తూ, యూనియన్ బలోపేతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధర్మపురి, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, మహిళా విభాగం అధ్యక్షురాలు శేషా రత్నం, గడ్డం కృష్ణ, తాటి రాజయ్య, మాజుల రాణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత గొర్ల కారులను ఆదుకోవాలి

- రూ. పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధి రమేష్ యాదవ్

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**




మహబూబబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో గొర్ల కాపరి ఏషబోయిన చేరాలు యాదవ్ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన గొర్ల కాపరి ఏషబోయిన చేరాలకు ప్రభుత్వం తరపున పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, 1994 లో గొర్ల కాపర్ల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన 559, 1016 జీవోలను ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, ఆవేదన వ్యకం చేశారు. వెంటనే గొర్ల కాపరులకు ఇచ్చిన జీవోలను అమలు పరచాలని, రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుతో మరణించిన ప్రతి గొర్ల కాపరి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.







# చదువులమ్మ ఒడి.. జంగపల్లి బడి

- సక్సెస్ బాటలో సర్కార్ బడి
- 25 ఏళ్ల చరిత్రను తిరగరాసిన విద్యార్థులు
- పదో తరగతి ఫలితాల్లో మండలంలోనే టాప్ ప్లేస్
- విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా అంశాలపై దృష్టి
- టెడ్ ఎడ్ టాక్స్ లైసెన్స్ పొందిన తొలి సర్కారీ బడి ఇదే
- సేంద్రీయ వ్యవసాయంతో కూరగాయలు పండిస్తున్న వైనం
- మధ్యాహ్న భోజనానికి మరిన్ని పోషక విలువలతో కూరగాయలు వినియోగం



**శెనార్తి మీడియా, గన్నేరువరం :**

గన్నేరువరం మండలంలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం రిజల్ట్స్ సాధించిన స్కూల్ ఇది. 61 మంది పరీక్షలు రాస్తే అందరూ పాస్ అయ్యారు. 500 మార్కులపైన 17 మంది సాధించారు. రాపోలు శ్రీజ 557 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. గత 25 ఏళ్లలో ఇన్ని మార్కులు రావడం ఇదే మొదటిసారి. మార్కుల గురించి మాత్రమే చెబుతుంటే ఇదేదో మార్కుల కార్ఖానా అని పొరబడేరు. ఏమాత్రం కాదు. ఎన్నో ప్రత్యేకతలు ఈ స్కూల్ సొంతం. విద్యార్థుల క్రమశిక్షణ, జీవన విధానం, ప్రకృతితో మమేకం, క్రీడాసాంస్కృతిక, విజ్ఞాన కార్యక్రమాలు ఇలా అన్నింటిలో ముందుంది.

అంతే కాదు టెడ్ ఎడ్ టాక్స్ లైసెన్స్ పొందిన ప్రభుత్వ స్కూల్స్‌లో తెలంగాణాలోని మొదటి స్కూల్ ఇదే. టెడ్ ఎడ్ టాక్స్ లైసెన్స్ ఇనాగురల్ ఫంక్షన్‌కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై విద్యార్థుల ప్రతిభకు ముగ్ధులై అభినందించడం విశేషం. జన్య ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 100 స్కూల్స్ ఉండగా అందులో 10 స్కూల్స్ సెలెక్ట్ అయ్యాయి. ఇందులో జంగపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉంది. హైబీజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డు-2024 అందుకుంది ఈ స్కూల్. ఎన్ఎంఎంఎస్‌కు గత రెండు సంవత్సరాలుగా 5 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. వీరికి ఏటా 12వేలు రూపాయలు స్కాలర్ షిప్ వస్తుంది. జిల్లా విద్యా శాఖ అధికారులు సూచించిన 33 ఇన్నోవేటివ్ యాక్టివిటీస్‌లో దాపు 17 కార్యక్రమాలు ఈ స్కూల్ పిల్లలతో చేయించారు.రాష్ట్ర స్థాయిలో ఈ పాఠశాల పిల్లలు గేమ్స్, స్పోర్ట్స్‌లో సత్తా చాటారు. సీఎం కప్ పోటీల్లో అథ్లెటిక్ విభాగంలో అక్షిత లహరి, సోనియా ఇద్దరు విద్యార్థినిలు సత్తా చాటారు. సైక్లింగ్ లో శ్రీజ, నవలిక, అక్షిత లహరీలు రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో హరిత హారం, కిచెన్ గార్డెన్ ప్రత్యేకంగా నిలుస్తాయి. బడి లోకి ఎంటర్ అవ్వగానే పచ్చని చెట్లు స్వాగతం పలుకు తాయి. పచ్చని తోరణం కళ్లముందు కద లాడినట్టే ఉంటుంది. ఇక స్కూల్‌లోనే సేంద్రీయ పద్ధతి లో పండించిన కురగాయలతోనే మధ్యాహ్న భోజనం పెడతా రు. ఈ పాఠశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఎన్నో అవేర్ నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు.ఎస్సీఈఆర్టీ వారు ఇటీవల పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

**మారుమూల ప్రాంతమైనా**

కృషితో నాస్తి దుర్భిక్షం అంటారు పెద్దలు. సరిగ్గా ఇదే సూత్రాన్ని ప్రధానోపాధ్యాయురాలు శారద టీచర్లు ఆచరణ లో పెడుతున్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే ఈ విషయాన్ని నూరిపోస్తున్నారు. కష్టపడి, ఇష్టపడి చదువు కుంటే సాధించలేనిదంటూ ఏది ఉండదని చెబుతు న్నారు. తను స్కూల్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గత రెండేళ్లుగా బడిని చక్కదిద్దే పనిలో పడ్డారు. గతానికంటే భిన్నంగా ఎవరూ తనదైన ఆలోచనా విధానం తో, ఉపాధ్యాయుల సహకారంతో స్కూల్‌ను టాప్ ప్లేస్‌లో నిలబెట్టారు. వినూత్న ఆలోచనలతో విద్యావ్యవస్థను తీర్చిదిద్దే పనికి పూనుకున్నారు. వ్యవసాయం దగ్గర నుంచి చిన్నాచితక పనుల వరకు ఏది ఎలా చేయాలనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పిల్లలకు అందిస్తున్నారు.

**జిల్లాకే గర్వకారణం**

టెడ్ ఎడ్ టాక్స్ లైసెన్స్ పొందిన ప్రభుత్వ స్కూల్స్‌లో తెలంగాణాలోని మొదటిది మా పాఠశాల. పాఠశాల ఎంపికయ్యేందుకు విద్యార్థులను మోటివేట్ చేశాం. వారికి అన్ని అంశాల్లో మెలకువలు నేర్పాం. ఇంగ్లిష్ లో అనర్గళంగా మాట్లాడేలా తర్ఫీదు ఇచ్చాం. టెడ్ ఎడ్ టాక్స్ లైసెన్స్ పొందడం జిల్లాకే గర్వకారణం

**వసుంధర, జే.శ్రీనివాస్, రాజమౌళి, జంగపల్లి పాఠశాల ఇంగ్లిష్ టీచర్లు**

**బడి.. అమ్మ ఒడిలా ఉన్నప్పుడే విద్యార్థులు సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టగలరు. గన్నేరువరం మండలంలోని జంగంపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ సరిగ్గా అలాంటిది. తల్లిదండ్రులు ఏ ప్రేమను అయితే పంచుతారో.. ఏ ఒడిలో అయితే పిల్లలు పెరిగి పెద్దవాళ్లు అవుతారో.. ఆ మధుర జ్ఞాపకాల లోగిలి ఈ బడి. అచ్చంగా అమ్మ ఒడి. ఏటా పదో తరగతి ఫలితాల్లో మండలంలోనే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ, సర్కారి బడులకు తనదైన సవాల్ విసురుతోంది ఈ స్కూల్. వినూత్న ఆలోచనలతో, సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాల అంటే ఇలా ఉండాలని చాటుతోంది. ఈ బడికి వెన్నెముకలా ఉంటున్న ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల గురించి ఎంత చెప్పినా తక్కువే. విద్యార్థులను తమ సొంతబిడ్డల్లా చూసుకుంటూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అహరహం శ్రమిస్తున్నారు.**

**విద్యా ప్రమాణాలు పెంచుతన్నాం**



130 దేశాలతో పోటీపడి టెడ్ ఎడ్ టాక్స్ లో స్థానం సంపాదించడం మా పాఠశాలకు గర్వకారణం. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నాం. వారిని శారీరకంగా, మానసికంగా సామర్థ్యాలను పెంపొంది స్తున్నాం. స్కూల్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యార్థుల అభ్యున్నతికి కష్టపడుతున్నం వినూత్న ఆలోచనలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నం. వ్యవస్థను తీర్చిదిద్దు పనికి పూనుకున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను జిల్లా స్థాయిలో ముందు వరుసలో నిలబెడతాం

**శారద, హెచ్ఎం, జంగపల్లి, జడ్పీహెచ్ఎస్**



### జోరువానలోనూ ఘనంగా

# హిందూ ఏక్తాయాత్ర

**వేలాదిగా తరలివచ్చిన జనం.. మార్మోగిన రామనామ స్మరణ**




**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

రామలక్ష్మణ జానకీ.. జైబోలో హనుమానీ.. భారత్ మాతాకీ జై నినాదాలతో కరీంనగర్ లోని ప్రధాన వీధులన్నీ మార్మో గాయి. హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర జోరువానలోనూ కొనసాగింది. గాంధీరోడ్లోని వైశ్యాభవన్ నుంచి ప్రారంభమైన యాత్ర రాజీవ్ చౌక్, టవర్సర్కిల్, గంజ్, శాస్త్రీరోడ్, భారత్ కీస్ చౌరస్తా, కమాన్, వనటౌన్, బస్టాండ్ ఇన్గేట్ నుంచి వెంకటేశ్వర్ ఆలయం చౌరస్తా మీదుగా తిరిగి వైశ్యాభవనక్కు చేరుకుంది. యాత్ర ప్రారంభంలో కేం ద్రమంత్రి బండి సంజయ్కుమార్, సామాజిక సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, హంపీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ మాట్లాడారు. భారీ వర్షం కురిసినా వేలాదిగా జనం తరలివచ్చారు. శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, హనుమాన్ విగ్రహాలు యాత్రలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డప్పు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పోలీసులు పటిష్ట బందోబ స్తు ఏర్పాటు చేశారు. సీపీ గౌస్ఆలం స్వయంగా పర్యవేక్షించారు. సుమారు 400మంది పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు







## హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్

**హోరు వానకు లెక్కచేయకుండా, హిందుత్వ భావాన్ని పదే పదే చాటి చెప్పేందుకు కదం తొక్కిన కాషాయ సైనికుల నడక అద్భుతంగా మలిచింది హిందూ ఏక్తా యాత్రను. కేరళ, తమిళనాడు, కర్ణాటక కళాకారుల విన్యాసాలు, 'జై హనుమాన్' నినాదాల నడుమ సాగిన కళారూపాలు హిందూ సంస్కృతిని ప్రతిబింబించాయి. బండి సంజయ్ స్పీచ్ కాషాయ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. యాత్ర మార్గంలో వ్యాపారులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. హిందుత్వ జోష్‌తో యాత్ర ముగిసిన తర్వాత బీజేపీ శ్రేణులు ఫుల్ ఎనర్జీలో కనిపించాయి.**

**- శెనార్తి మీడియా, కరీంనగర్**







## దళిత వైతాళికులు భాగ్యరెడ్డి వర్మ

దళిత వైతాళికులు సంఘ సంస్కర్త ఆది అంధ్ర సభ స్థాపకులు భాగ్యరెడ్డి వర్మ తేదీ 22 మే 1888 సంవత్సరంలో జన్మించారు. భాగయ్యగా ఉన్న తన పేరును భాగ్యరెడ్డిగా మార్చుకున్నాడు.దళిత సమాజోద్ధరణ మార్పుకోసం 1906లో హైదరాబాద్ సంస్థానంలో షెడ్యూల్డు కులాల బాలికలకు విద్యను అందించడం కోసం జగన్మిత్ర మండలిని స్థాపించి విద్యా ఆవశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొట్ట మొదటిగా హైదరాబాదు లోని కోటిలో ప్రాంతంలో ఆది-హిందూ భవన్ స్థాపించి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి వారి అభ్యున్నతికి మార్గదర్శకులయ్యారు . అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటుచేసి భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి దళిత ప్రజల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకువచ్చారు ఈ సంస్థ కృషివల్ల బాల్య వివాహాల నిర్మూలనతో పాటు దేవదాసి జోగిని వంటి దురా చారాలను నిర్మూలించడం కోసం పూర్తిగా పనిచేసింది.1921లో మన్య సంఘం యొక్క పేరును ఆది హిందూ సోషల్ సర్విస్ లీగ్ గామార్చుచేశారు. వారిఆధ్వర్యంలో 1917 విజయవాడలో ప్రారంభమై న ఆది ఆంధ్ర మహాజనసభ అధ్యక్ష హోదాలో తోలి ప్రసంగంలోనె ఏ పురాణ ఇతిహాసాల్లోనూ పంచములనే పదం లేదని కనుక ప్రజలే పంచములని తీర్మానించాడు ఈ సభల ప్రభావంతో సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా గుర్తించింది.వీరు మొదట్లో అర్య సమాజం బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు బ్రహ్మసమాజం వేదాల యొక్క ఆధిక్యతను ప్రశ్నించడం, యజ్ఞోపవితాన్ని త్యజించడం వంటి భావనల వల్ల బ్రహ్మ సమాజం వైపు మొగ్గుచూపాడు అయితే అర్య సమాజంలో చేరిన దళితులకు ఇతర అగ్రకులాలకు సమాన గౌరవం లభించడంలేదని గమనిం అర్య సమాజం బ్రహ్మసమాజం ఏవీ దళితులకు గౌరవాన్ని ఇచ్చేవి కావని భావించి గౌత మ బుద్ధుని సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాలపట్ల బౌద్ధం పట్ల ఆకర్షి తుడై ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపుపేవాడు తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు.రెడ్డి అన్న పదం రేడు నుండి వచ్చిందని దీని అర్థం పాలకులని మా పూర్వీకులు పాలకులే కాబట్టి నేను పాల కుడిని ఎందుకు కాకూడదని ఆయన తన పేరు చివరన రెడ్డిని చేర్చుకున్నాడు అల బాగయ్య భాగ్యరెడ్డిగా 1913లో ఆర్య సమాజ్ వార్షిక సదస్సులో ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తించి వర్మ అన్న బిరుదును ప్రధానం చేయడం మూలంగా భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందారు. వారు స్థాపించిన భాగ్యనగర్ అనే పత్రికలో తొలి సారిగా తను రాసిన వెట్టి మాదిగ నవల సాహిత్యా న్ని తను ప్రచురించాడు. భాగ్యరెడ్డి వర్మ 18 ఫిబ్రవరి 1939 రోజున క్షయ వ్యాదితో హైదరా బాదులో మరణించాడు.



**రాసూరి మల్లికార్జున్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు**